www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 14 సెప్టెంబర్ 2023

5

కోనసీమ

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-మండపేట

స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో పట్టణ పొదుపు మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువుల ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్‌ను చైర్‌పర్సన్ దుర్గారాణి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబులు బుధవారం ప్రారంభించారు. అనంతరం స్టాల్స్ లోని ఉత్పత్తులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పేదరికాన్ని అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్‌లు పిల్లి గణేశ్వరరావు, వేగుళ్ల నారయ్య బాబు, కమిషనర్ టి.రామ్మకుమార్, కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్,చిట్టూరి సతీష్, మలసాని సీతామహాలక్ష్మి, గ్రంథి శ్రీనివాస్, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, ఎఎంసి డైరెక్టర్ కొప్పిరెడ్డి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్యపరమైన అవగాహన కల్పించి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని ఆరోగ్య సేవలు అందిం చడమే లక్ష్యంగా రూపొందించబ డిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. పేదలందరి ఆరోగ్య భద్రతకై అండగా నిలిచి ఆరోగ్య భరోసా కల్పించాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం సిఎం జగన్, ఉన్నతా ధికారులు తాడేపల్లి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 26 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష అమలు తీరు విధి విధానాలను వివరించారు. ఈ వీడియో కాన్ఫరె న్స్

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జగనన్నఆరోగ్య సురక్ష కార్యమంలో మొదటి దశలో వాలంటీర్లు, గహసారథులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి ఆరోగ్యశ్రీ సేవల వివరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యశ్రీ అనుబంధ ఆసుపత్రుల జాబితాతో కూడిన వివరాలు అందించి ఆయా వైద్య సేవలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన పెంపొందించాలన్నారు. ప్రతి ఇంటిలో ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి, స్థానిక ఎఎన్ఎం లకు తెలియజేయాలన్నారు. రెండవ దశలో ఎఎన్ఎంలు, సిహెచ్ఒలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన వారికి షుగర్, బీపీ, రక్త పరీక్షలు ఆ యొక్క వివరాలను సిటిజన్ మొబైల్ యాప్ లో నమోదు

వీడియోకాన్ఫరెన్స్ పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

చేయాలన్నారు. శిబిరాల నిర్వహణ సమయానికి వారి హెల్త్ రిపోర్ట్ సిద్ధం చేస్తారని. ఈ నెల 8న ఉచిత శిబిరాల నిర్వహణ తేదీలను ఎంపిడిఒలు విడుదల చేశారన్నారు. ప్రజల ఆరోగ్య సమ స్యలకు స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా చికిత్స అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ధ్యేయమ న్నారు. ఇందులో భాగంగా ఈనెల 15 నుంచి గ్రామ, వార్డు వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించాల న్నారు. ఆరోగ్యశ్రీ కరపత్రాలను పంపిణీ చేసి. ఆయా వైద్య సేవలను వివరించి అవగాహన పెంపొందించాలన్నారు ఈనెల 16 నుంచి వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, వైఎస్సార్ అర్బన్ క్లినిక్‌ల పరిధిలోని గృహాలను ఏఎన్ఎంలు, కమ్యూని టీ హెల్త్ అధికారులు సందర్శించాల న్నారు ప్రజలకు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలను గుర్తించాలన్నారు. ఆ వివరాలను డాక్టర్లకు అందుబాటు లో ఉంచాలన్నారు ఆరోగ్య సమస్యలున్న వారు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఏఎన్ఎంలు, కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్లు టోకెన్ నంబర్లు జారీ చేయాలన్నారు. మూడవ దశలో వైద్య శిబిరాలు నిర్వహణకు మూడు రోజులు ముందుగా ప్రజాప్రతినిధులు గహ సారథులు వాలంటీర్లు మూడు రోజులలో మీ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ముందుగా తెలియజేయాలన్నారు. నాలుగో దశలో ఈనెల 30 నుంచి జిల్లా వ్యాప్తంగా 22 మండలాల పరిధిలోని 432 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, 7 అర్బన్ ఆరోగ్య కేంద్రా లలో ఈనెల 30 నుండి అక్టోబర్ 31 వరకు 56 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్, జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి పద్మశ్రీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి అదనపు డిఎంఅండ్‌హెచ్ఒ భరత్ లక్ష్మి, ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

కళాశాల్లో కోర్సులు ఎత్తివేయడం అన్యాయం

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్రంలో డిగ్రీ విద్యలో నూతనంగా ప్రవేశపెట్టిన హానర్స్ కోర్సుల్లో ఎక్కువ ప్రవేశాలు లేవనే సాకుతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొన్ని కోర్సులు ఎత్తివేయడం అన్యాయమని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ మదన్ గుంజా అన్నారు. ఏదైనా నూతన కోర్సులు ప్రవేశపెట్టినప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయని వాటిని అధిమించగలిగితేనే కోర్సులు ప్రవేశపెట్టాలే తప్ప కోర్సులు ప్రవేశపెట్టి ఎక్కువ మంది విద్యార్థులు లేక కోర్సు తీసివేస్తే మరి జాయిన్ అయిన విద్యార్థుల పరిస్థితి ఏంటని మండిపడ్డారు. నూతనంగా వచ్చిన హానర్స్ విధానం గందరగోళంగా ఉండడంతో ప్రవేశాలు తగ్గనప్పటికి అసలు జాయిన్ అయిన విద్యార్థుల గురించి ఆలోచించాలని అన్నారు. విద్యార్థులను బలవంతంగా కళాశాలలు మార్చడం, గ్రూపులు మార్చివేయడం, ఇక్కడ ఉన్న గ్రూపులు

వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎత్తివేయడం చేస్తే తీవ్రంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టికెవి.శ్రీనుసూరావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ మదన్ గుంజా, మండలం కార్యదర్శి వెలుమూరి హేమంత్ కుమార్, డి.కిషోర్, కె.ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాల్లో బుధవారం జిల్లాస్థాయి లో గృహ నిర్మాణాల పురోగతిపై జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ సచివాలయ లేఅవుట్ల వారిగా జగనన్న కాలనీల నిర్మాణాల పురో గతిపై సమీక్షించి అసంతప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వారంలో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఆశించిన స్థాయిలో పురోగతి సాధించని ఇంజనీర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవరత్నాలు పేదలందరికీ ఇళ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆ దిశగా పురోగతిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె స్పష్టం చేశా రు. సచివాలయ పరిధిలో ఇంజినీరింగ్ సహాయకుల తమ విధి నిర్వహణలో సింహభాగం గృహ నిర్మాణాలకు వెచ్చించేలా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ప్రస్తుతం కేవలం పురోగతిని సింగిల్ డిజిట్‌లోనే సాధించడాన్ని ఆమె తప్పు పట్టారు. ఇకపై ఆశించిన పురోగతిని తప్పనిసరిగా ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సహకారంతో సాధించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు తో పాటు డ్వాక్రా ద్వారా రూ.35వేలు, గృహ నిర్మాణ సంస్థ ద్వారా రూ. 20వేలు అడ్వాన్సు ఇస్తోందని అలాగే మెటీరియల్ కూడా సకాలంలో అందించి అన్ని విధాల ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఇంజినీర్లు కూడా ప్రత్యేక ఫోకస్ పెట్టి గృహ నిర్మాణాలను స్టేజ్ కన్వర్షన్ ద్వారా పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఇంజనీర్లు లబ్ధిదారులను గృహ నిర్మాణం చేపట్టేలా చైతన్య పరిచి నిర్మాణాలను వేగవంతం చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు కావలసిన సపోర్టును గృహ నిర్మాణ సంస్థ ఇంజినీర్లు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు సిహెచ్.బాబురావు, గృహనిర్మాణ సంస్థ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా స్వామ్య వ్యవస్థల ఏర్పాటుకు మూలమైన ఓటర్ల జాబితాను పారదర్శకంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి అంశంలో పర్యవేక్షణ, జవాబు దారితనంతో రూపొందించడం జరుగుతోం దని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తి బాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో డిఆర్ఓ చాంబర్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వ హించి ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియలోని అంశాలపై డిఆర్ఓ విశదీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరును ఖచ్చితం గా ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి ఓటు హక్కును కల్పించడంతో పాటుగా సర్వేలో ఓటరుగా స్థానికం గా నివాసం ఉంటుంది లేనిది పరిశీ లించి నిర్ధారించడం జరుగుతోం దన్నారు. కొత్త ఓటు నమోదుకు జనవరి 1, 2024 నాటికి 18 ఏళ్ల నిండిన వారు ఓటరుగా నమోదుకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. కార్యక్ర మంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర రావు, జిల్లా టిడిపి కార్యదర్శి ఎ.స్వామి నాయుడు తదితరులు పాల్గొ న్నారు. **మండపేట** మండపేట నియోజ కవర్గంలో ఆగస్టు నాటికి 2,14,346 మంది ఓటర్లు ఉన్నట్లు మండపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధాసాగర్ తెలిపారు. బుధవారం మండపేట పట్టణంలో ఇటింటికి సర్వే నిర్వహించిన బిఎల్ఒల నివేదికలు పరిశీలించి ఓటర్ల నుంచి వచ్చిన దరఖాస్తులు ఆమోదదించారు. మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్ పాల్గొన్నారు.

గోవిందరాజును కలిసి అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు, (ఇన్‌సెట్‌లోపండు గోవిందరాజు)

ఎఎంసి ఛైర్మన్‌గా గోవిందరాజు నియామకం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజును నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయని మార్కెట్ కమిటీ కార్యదర్శి పి.వాసుదేవరావు బుధవారం తెలియజేశారు. ఈ పదవిలో ఈయన రెండేళ్లపాటు కొనసాగుతారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా 2020 నుండి ఇప్పటివరకు ఆయన కొనసాగారు. మళ్లీ రెండోసారి ఆయన ఈ పదవికి ఎంపిక అవ్వడం పట్ల నియోజకవర్గంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సి సామాజిక వర్గం నుంచి రెండోసారి తనను ఎంపిక చేసినందుకు సిఎం జగన్‌కి, మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కు గోవిందరాజు కతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ గా ఎంపికైన విషయం తెలుసుకున్న డిసిఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావు, సర్పంచ్ లు అంబటి తుకారం, పోతురాజు బాబురావు, తోకల శ్రీనివాస్, కోటి వెంకట్రావు, గుంటూరు అప్పారావు, నేదూరి సంతోష్, యలమంచిలి సత్యనారాయణ, మల్లిడి వెంకట్రావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బత్తుల అప్పారావు, ఎంపిటిసి సభ్యులు కొండేపూడి అప్పారావు, మెండు వెంకటేశ్వరరావు జ్ఞానలక్ష్మి, యన్నం దేవి, దడాల రవికుమార్, సాదే రాజేష్ తదితరులు గోవిందరాజు ను కలిసి అభినందనలు తెలియజేశారు. త్వరలో ప్రమాణ స్వీకారోత్సవానికి జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గోవిందరాజు అనుచరులు ప్రజాశక్తికి తెలియజేశారు.

'వరి' తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

వరి పంటను ఆశించే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏరువాక కేంద్రం అమలాపురం శాస్త్రవేత్త డా.బి.భవాని అన్నారు. బుధవారం టేకిలో నిర్వహించిన వైఎస్ఆర్ పొలంబడిలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

ప్రస్తుతం వరి పంటలో ఆకు నల్లి, పాము పొడ తెగులు, అధికంగా ఉందన్నారు. వీటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకుడు హరిబాబు, పొలంబడి గ్రూప్ లీడర్స్ కొత్తపల్లి కపారావు, దామిన బుల్లిరాజు, కామిరెడ్డి రాముడు, కొండిపర్తి పట్టాభి రామయ్య, దాసర వీరేంద్ర చౌదరి, చేకూరి విష్ణు మూర్తి, రైతులు, పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట పిహెచ్ సి ఆధ్వర్యంలో బుధవారం మాచవరం-4 సచివాలయం నందు ఐదేళ్ల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు సిహెచ్ఒ బి.అప్పారావు తెలిపారు. బాలింతలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. అలాగే ఇసుకపూడి సచివాలయంలో ఎమ్ఎల్‌హెచ్ పి. ఎస్.సుమంత్, పిహెచ్‌సి నందు డాక్టర్ కెఎస్.శ్రీనివాస్ పేషెంట్ లకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతాకుమారి, ఎఎన్ఎమ్‌లు, ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కొత్త పింఛన్ల అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రభుత్వం కొత్తగా మంజూరుచేసిన పింఛన్లను లబ్ధిదారులకు బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. వివరాలుఇవి..

మండపేట పేద ప్రజలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. బుధవారం స్థానిక ధర్మవరం చెరువు వద్ద ఉన్న కల్యాణ మండపంలో పట్టణ పరిధిలో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూకదుర్గ రాణి అధ్యక్షతన జరిగింది. అనంతరం పట్టణ పరిధిలో ఎంఎల్‌సి తోట నూతనంగా మంజూరైన 328 పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు .కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు, వైసీపీ రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ టి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** అర్హతే లక్ష్యంగా నూతన లబ్ధిదారులను గుర్తించి పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతామహాలక్ష్మి అన్నారు. చొప్పెల్లకు కొత్తగా 39 పెన్షన్లు మంజూరు కాగా వాటిని సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు చేతులు మీదుగా రూ.1,09,500 లబ్ధిదారులకి పంపిణీ చేశారు. అలాగే నూతన రైస్ కార్డులు అందజేశారు. కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి సభ్యుడు దియ్యన వీర్రాజు, పిహెచ్‌సి సభ్యులు జాంపోలు మాణిక్యం, వార్డ్ మెంబర్లు తోరాటి దుర్గారావు, తోట సూరిబాబు, నేతలు వాసనరాజు, దియ్యన పెద్దకాపు, నాగిరెడ్డి రాజు, సిబ్బంది, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయంలో కొత్త గా మంజూరైనా 569 మందికి వైసిపి కొత్త పింఛన్లను బుధవారం ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలలో సిఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారని, లబ్ధిదారులు గుర్తింపు లో రాజకీయ జ్యోక్యం లేకుండా పథకాలను మంజూరు చేసి, అర్హత ఉన్న వారికి అందిస్తున్నామన్నారు .సంక్షేమం, అభివద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం పనిచేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, వైస్ ఎంపిపి సాకా శ్రీనివాస్, ఎంపిడిఒ ఎం.రామకష్టారెడ్డి, తహశీల్దార్ కె. సూర్యారావు, పలు శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ,సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు,లబ్ధిదారులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఉప్పలగుప్తం పంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్ లను స్థానిక సర్పంచ్,సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు అందజేశారు. పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కొత్తగా మంజూరైన 44 పింఛన్ లను సర్పంచ్ చిన్నవరాజు

చొప్పెల్లలో పింఛన్లు అందుకున్న లబ్ధిదారులతో ఎంపిపి తదితరులు

మండపేటలో పింఛను అందజేస్తున్న ఎంఎల్‌సి తోట తదితరులు

లబ్ధిదారులకు అందజేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.**అంబాజీపేట** ఈ నెలలో కొత్తగా మంజూరైన 11 వైయస్సార్ నూతన పింఛన్ లు వాకలగరువు సర్పంచ్ మద్దింశెట్టి సుబ్బారావు చేతుల మీదుగా పంపిణీ బుధవారం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గోగు శ్రీ రామమూర్తి,వాకపల్లి శ్రీనివాసరావు,కొత్తపల్లి సత్యనారాయణ, వాకపల్లి శ్రీను,సిద్దాబత్తుల శ్రీను, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎండి.ఇబ్రహీం, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తంలో పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్

సమస్యల పరిష్కారానికి ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పి.గన్నవరం ఫీల్డ్ అసిస్టెంట్లు తమ సమస్యలు పరిష్కరించాలంటూ బుధవారం ఎంపిడిఒ ఎం.భారతికి వినతి పత్రం అందజేశారు. టార్గెట్ విధానం రద్దుచేసి అందరిని పీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించి రెగ్యులర్ చేయాలని, వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మేడిది పరందామయ్య, జిల్లా కోశాధికారి జి.వెంగళరావు, ఎ.ప్రసాద్, ఎస్.సుబ్బారాజు, భవాని, తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో రాజు ప్రతిభ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

నల్లూరు గ్రామానికి చెందిన శల్లా రాజు జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో సరళ దేవి కళ్యాణమండపం నందు నిర్వహించిన వైఎస్ఆర్ మెమోరియల్ జాతీయస్థాయి కుంగ్‌ఫు, కరాటే పోటీలలో శల్లా రాజు సీనియర్స్ గ్రీన్ బెల్ట్ స్పారింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ మెడల్స్ సాధించినట్లు ఆ సంస్థ గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు తెలిపారు. బుధవారం రాజును స్థానిక మండల అధ్యక్షులు మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, గ్రామ సర్పంచ్ కురుపూడి విజయ్ శ్రీ రాంబాబు, వైసిపి నాయకులు కుడుపూడి శివశంకర్, అతికెల శంబులింగం, గ్రామస్తులు రాజును అభినందించారు.

లోకేష్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-కొత్తపేట

రాజమహేంద్రవరంలోనే ఉన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు తన యుడు బండారు సంజీవ్ బుధవారం కలి శారు. సంజీవ్ మాట్లాడుతూ అధినేత చంద్ర బాబు కోసం యువతంతా శాంతి యుతంగా న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

టిడిపి శ్రేణుల రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు అరెస్టుకు నిరస నగా టిడిపి శ్రేణులు బుధవారం రిలేనిరాహార దీక్షలు చేశారు.

రామచంద్రపురంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న టిడిపి నేతలు

మండపేట చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు బుధవారం చేపట్టారు. పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామికంగా, రాజకీయ కక్ష సాధింపుతోనే చంద్రబాబు నాయుడు అరెస్టు జరిగిందన్నారు. ప్రజాస్వామ్య వాదులంతా ఈ అరెస్టును ఖండించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి నాయకులు చుంద్రు వరప్రకాష్, గుండు వీరతాతరాజు, ఎ.బండి గోవిందు, శిరంగి ఈశ్వరరావు, వల్లూరి ఇందిరారాణి, చాపల వీరబాబు, బుంగా సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం నిరసన దీక్షలు చేపట్టారు. రామచంద్రపురం పార్టీ ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్షల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాబు కి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష లు కొనసాగిస్తున్నామన్నారు. మొదటి రోజు రామచంద్రపురం పట్టణ పార్టీ తెలుగుయువత నాయకులతో ప్రారంభించిన నిరసనలు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ కార్యకర్తలతో గురువారం నుంచి మండల స్థాయిలో నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో రెడ్డి సుబ్రమణ్యం తో పాటు రెడ్డి అనంతలక్ష్మి, గరికపాటి సూర్యనారాయణ, మేడిశెట్టి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, బలుసు శివప్రసాద్, మొర్రీడ్ి ,పోతుల మాధవ రామచంద్రపురం పట్టణపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.**మామిడికుదురు (పి.గన్నవరం)** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పి.గన్నవరం లో బుధవారం రిలే నిరాహార దీక్ష లు చేపట్టారు. మాజీ జెడ్‌పి ఛైర్మన్ నామన రాంబాబు మాట్లాడుతూ చంద్రబాబును విడుదల చేసే వరకు ప్రభుత్వ తీరును నిరసిస్తూ దశలవారీ పోరాటం కొనసా గుతుందన్నారు. రిలే నిరాహార దీక్షలో డొక్కా నాథ్‌బాబు, వక్కలంక బుల్లియ్య, మోకా ఆనంద్ సాగర్, గణపతి వీరరాఘవులు, చిట్టూరి శ్రీని వాస్, డి.శ్రీనురాజు, గూడాల ఫణి, డి.సురేష్, పెండ్ర రమేష్, నాగాబత్తుల శాంత కుమారి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

'స్వామితాత' మృతికి ఎంఎల్ఎ నివాళి

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని చెముడులంకకు చెందిన పొగాకు వర్తకులు, వైసిపి సీనియర్ నేత దొండపాటి స్వామి తాత అనారోగ్యంతో బుధవారం వేకువ జామున పరమపదించారు. ఈయనకు వెంకట్రామయ్య, శ్రీరాములు ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలు మొత్తం 8 మంది సంతానం ఉన్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పార్టీ శ్రేణులతో విచ్చేసి స్వామితాత పార్థివదేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ చిర్ల, ఇన్‌సెట్‌లో (స్వామితాత)(ఫైల్‌ఫొటో)

ఈ సందర్భంగా ఎంఎల్ఎ జగ్గిరెడ్డి మాట్లాడుతూ స్వామి తాత మృతి వైసిపికి తీరని లోటని అన్నారు. ఆయన వెంట వైసిపి మండల కన్వీనర్ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, వైసిపి నేతలు దొండపాటి శ్రీను, అడబాల వీర్రాజు, బి.వీరవెంకటరావు, తిరణాతి కృష్ణమోహన్, తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా పలుచోట్ల క్రీడాపోటీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల పాఠశాలల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. వ

నేరాలు ఘోరాలు

హత్య కేసులో యావజ్జీవం

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

హత్య కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ బుధవారం పెద్దాపురం 7వ అదనపు జిల్లా న్యాయస్థానం తీర్పును వెలువరించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రూ.200 బాకీ విషయంలో జరిగిన గొడవ ఈ హత్యకు దారితీసింది. 2014లో వడ్డమూరు గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద వున్న షేక్ నాగూరుసాహెబ్‌ను అబ్దుల్లా ఇనుపురాడ్డుతో తలపై విచక్షణ రహితంగా కొట్టగా అక్కడికక్కడే చనిపోయినాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడు అబ్దుల్లాను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో యావజ్జీవ కారాగార శిక్ష, రూ.వేయి జరిమానా విధిస్తూ 7వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి నిఖిత ఆరోరా తీర్పునిచ్చారని పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం సమనసలో వైన్‌షాప్ సమీపంలో ప్రధాన పంట కాలువలో గుర్తు తెలియని మృతదేహాన్ని కొట్టుకొచ్చింది. తీవ్ర దుర్వాసన రావడంతో స్థానికులు విఆర్ఒకు సమాచారం అందించారు. విఆర్ఒ ఫిర్యాదు మేరకు అమలాపురం తాలూకా పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. మృతుని వయస్సు 65 ఏళ్లు ఉంటాయని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు అమలాపురం తాలూకా పోలీస్టేషన్ 9440796562, 9440796525 నెంబర్లను సంప్రదించాలన్నారు.

మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రమాదవశాత్తు మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కూనవరంలో చోటు చేసుకుంది. ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు కథనం ప్రకారం కూనవరానికి చెందిన నల్లా వీరవెంకట సత్యనారాయణ(47) బుధవారం ఉదయం బహిర్భూమికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు కూనవరం ప్రధాన మురుగు కాలువలో పడి మృతి చెందాడు. ఈ మేరకు మృతుని కుమారుడు సాయిబాబు ఫిర్యాదు చేశాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ తెలిపారు.

చెరువులో బాలుని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి – చాగల్లు

స్థానిక మాతంగి చెరువులో కొవ్వూరు మండలం పంగిడికి చెందిన హౌషణ్(9) మృదేహం బుధవారం లభించింది. పంగిడికి హౌషణ్ ఆదివారం నుంచి అదృశ్యమయ్యాడు. ఈ మేరకు బాలుని తండ్రి జాన్ రత్నం సోమవారం చాగల్లు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మూడు రోజులుగా చాగల్లు చుట్టుపక్కల ఆ బాలుని ఆచూకీ కోసం తిరుగుతున్నారు. బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలోనే చాగల్లులోని మాతంగి చెరువులో గుర్తు తెలియని బాలుడి మృతదేహం కన్పించినట్లు స్థానికులు సమాచారం ఇచ్చారు. ఈ మృతదేహం హౌషణ్(9)గా కుటుంబ సభ్యులు గుర్తించారని ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు.

గోడపత్రికను ఆవిష్కరించిన డివైఇఒ

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

వరల్డ్ ఓ జోన్ డే సందర్భంగా ఎపి కౌన్సిల్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఈవివిఎన్ నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వరల్డ్ ఓజోన్ డే ను నిర్వహించి, విద్యార్థులకు శాస్త్రీయ అంశాల పట్ల అవగాహన పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ సమన్వయ కర్త కె. సతీష్ బాబు, జిల్లాసైన్స్ ఆఫీసర్ శ్రీనివాస్ నెహ్రు, సిఎంఒ శ్రీనివాస్, సిబ్బంది మురళి పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి అమలాపురం రూరల్

అమలాపురం మండలం కామనగరువు ఆర్‌విఆర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ నక్క అరుణకుమారి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 'గడపగడపకూ మన ప్రభుత్వం' నుంచి రూ.5 లక్షలు, పంచాయతీ నిధుల నుంచి రూ.5 లక్షలు మొత్తం రూ. 10 లక్షలతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యతతో కూడిన మెటీరియల్ వాడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. గ్రామంలో మారుమూల ప్రాంతాలకూ రోడ్డు మార్గాలను ఏర్పాటు చేస్తున్నామనానరు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ, వార్డు సభ్యులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపిపి తోరాటి

కమ్యూనిటీ హాల్ నిర్మాణం వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఆలమూరు

కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అన్నారు. చొప్పెల్లలో ఎంపీ, జడ్‌పిటిసి నిధులతో జరుగుతున్న కాపు కల్యాణ మండపం నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. గుత్తేదారుకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఆయన వెంట మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, వైసిపి నేతలు దంగేటి బాపనయ్య, జాంపోలు మాణిక్యం, దియ్యన వీరాజు, తోరాటి దుర్గయ్య, నాగిరెడ్డి రాజు, వాసన రాజు, తోట సూరిబాబు, పి.సూరిబాబు తదితరులున్నారు.

ప్రి రిపబ్లిక్ డే పెరేడ్ సెలక్షన్స్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి – రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రి రిపబ్లిక్ డే పరెడ్ క్యాంప్ సెలక్షన్స్‌ను నిర్వహించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నుంచి 250 మంది ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొని తమ ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్రమంలో విసి ఆచార్య కె.పద్మరాజు హాజరై మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవదృక్పదం, క్రమశిక్షణ, విలువలు, సమాజం పట్ల అవగాహన వంటివి అలవాటు అవుతాయన్నారు. వివిధ స్థాయిల్లో జరిగే ఎంపికలలో విద్యార్థులు ప్రతిభ కనపరచి 2024 జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే కార్యక్రమంలో నన్నయ విశ్వవిద్యాలయ ఔనత్యానికి చిహ్నాలుగా నిలవాలన్నారు. విద్యతోపాటు సమాజహితమైన కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలని, నైపుణ్యాలను పెంచుకుని ఉన్నత

శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల ఉన్నతిని ఆకాంక్షించే తల్లిదండ్రులను అభినందిస్తూ వారికి సహకారులుగా ఉండాలనిసూచించారు. ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ ఎం.రామకష్ణ మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో ప్రతిభ కనపరచిన విద్యార్థులను ప్రి ఆర్డీ క్యాంప్‌కు ఎంపిక చేస్తామని, దానిలో ప్రతిభవంతులైనవారిని ఢిల్లీ క్యాంప్‌కు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ ఏడాది ప్రి ఆర్డీ క్యాంప్ సెలక్షన్స్‌ను విజయవాడలో నిర్వహిస్తున్నామని, ఆరు రాష్ట్రాల నుంచి విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ప్రతిభవంతులైన విద్యార్థులను ఎంపిక చేయడానికి హైట్, రన్నింగ్ రేస్, మార్చ్ పాస్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఇతర టేలెంట్‌లపై పట్టును పరిశీలించడానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్‌రిజిస్ట్రార్ ఆచార్య కె.శ్రీరమేష్, ఎన్ఎస్ఎస్ ఆఫీసు సూపరింటెండెంట్ సంజయ్, డా.ఎం.గోపాలకష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు పనులు

ప్రజాశక్తి-మండపేట

పనులను పరిశీలిస్తున్న ఎంపిపి వాసు

పంచాయతీ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని ఎంపిపి ఉండమట్ల వాసు కాంట్రాక్టర్, సిబ్బంది నాగాచింతాలు. మండపేట-ద్వారపూడి రోడ్డు నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాధ్యమైనంత తరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఆయన వెంట వైసిపి సీనియర్ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, కరెడ్ల అన్నవరం తదితరులున్నారు.

యానాం వార్తలు

కేక్‌ను కట్ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

'ఉమా' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి – యానాం

ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ వికలాంగులకు చేస్తున్న సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ అధ్యక్షులు పులవర్తి శ్రీను అన్నారు. స్థానిక ఫెర్రీరోడ్ ఉన్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ 35వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డివివి.సత్యనారాయణ, రామ్‌కుమార్, చెక్కల అరుణ్‌కుమార్, ఎస్.శ్రీనివాస్, కె.లలిత్, సంస్థ సిబ్బంది కె.శ్రీనివాస్, తాతారావు, ఎం.సుశీల, ఉదయకుమారి, మహేశ్వరి వికలాంగుల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గవర్నర్ నుంచి జ్ఞాపికను అందుకుంటున్న ఎఎల్ఎ అశోక్

గవర్నర్ నుంచి జ్ఞాపికను అందుకున్న ఎంఎల్ఎ గొల్లపల్లి

ప్రజాశక్తి – యానాం

యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ్‌సై, ముఖ్యమంత్రి రంగసామి నుంచి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. బుధవారం పుదుచ్చేరిలో కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రవేశపెట్టిన 'టిబి హరెగ భారత్ జీతేగా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పుదుచ్చేరి గవర్నర్ తమిళ్ సై,ముఖ్యమంత్రి రంగస్వామి పాల్గొన్నారు. యానాం ఎంఎల్ఎ అశోక్ యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదైన టిబి పేషంట్స్‌కి గత సంవత్సరం కాలం నుంచి తన సొంత డబ్బుతో నెలకి సుమారు 14 నుంచి 18 మందికి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సెల్వ గణపతి, మంత్రులు, ఎంఎల్ఎలు, పుదుచ్చేరి ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

పలువురిపై వీధి కుక్క దాడి

ప్రజాశక్తి – యానాం

యానాం పరిధిలోని కనకలాపేట గ్రామంలో రోజులుగా వీధికుక్కలు మహిళలపై దాడులు చేస్తు గాయపరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక తెలుపు రంగు కుక్క సుమారు 8 మంది మహిళలు, విద్యార్థులను కరిచి గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు కుక్కలను పట్టుకుని దూర ప్రాంతాలకు తరలించాలని కోరారు.

వాహనాల ఫిట్‌నెస్ పరీక్షించాలని వినతి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ప్రైవేట్ పాఠశాలల ఫిట్‌నెస్ బస్సుల్లో విద్యార్థులను తరలిస్తున్నారని దీని వల్ల ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని పేర్కొంటూ జిల్లా మానవ హక్కుల సంఘ అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ సిఐ కె దుర్గాప్రసాద్‌కు బుధవారం వినతిపత్రం అందచేశారు. అనంతరం అప్పలకొండ మీడియాతో మాట్లాడుతూ సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైవేట్ పాఠశాలకు నిత్యం పాఠశాల ప్రత్యేక బస్సుల్లో విద్యార్థులను తరలిస్తున్నారని, ఈ బస్సులు ఎంతవరకూ ఫిట్ నెస్ కలిగి ఉన్నాయనే దానిపై తరచూ ఆర్‌టిఒ అధికారులు తనిఖీలు చేపట్టాల్సి ఉండగా ఎటువంటి తనిఖీలు చేపట్టడం లేదన్నారు. దీని వల్ల ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. పరిమితికి మించి ఆటోల్లో చిన్నారులను పాఠశాలలకు తరలిస్తున్నారని, ఆటో వెనుక ఉన్న డోర్‌పై కూడా చిన్నారులను కూర్చోపెడుతున్నారని, ఎటువంటి ఫిటనెస్ లేని ఆటోల్లో చిన్నారులను తరలిస్తున్నారని పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల సంఘ నాయకులు కుంచే నానిబాబు, ఎండీ వల్లీ బాషా తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ

జగ్గంపేట రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా మంజూరైన పెన్షన్లను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రామవరంలో వైసిపి నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. అలాగే మర్రిపాకలో వైసిపి నాయకులు చేతుల మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్లకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే 6 నెలలో నూతన పెన్షన్లు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపాక సర్పంచ్ జగటాల ఆనందరావు, వైసిపి మండల అధ్యక్షులు రామన్నదొర పాల్గొన్నారు.

వృక్షం పడి బైకులు ధ్వంసం

అమలాపురం: అమలాపురం పట్టణం గోఖలే సెంటర్లో ప్రధాన రహదారిని అనుకుని ఉన్న భారీ వక్షం బుధవారం నేలకొరిగింది. ఘటన జరిగిన సమయంలో వృక్షం కిందన ఉన్న రెండు బైకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఆ సమయంలో చెట్టు కింద ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది వృక్షాన్ని తొలగించారు.

మఠాల రక్షణకు చర్యలు

కాకినాడ కార్పొరేషన్ : దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో జిల్లావ్యాప్తంగా మఠాలను గుర్తించి వాటిని పరిరక్షించేందుకు, ఇఒలు, అర్చకులు, ధర్మకర్తలు కృషి చేయాలని ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ దేవాదాయ ధర్మ శాఖ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మఠాలను తిరిగి ప్రాచుర్యంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో 17 మఠాలను గుర్తించామన్నారు. వీటి బాధ్యత ఎవరు నిర్వహిస్తున్నారు?ఆదాయం ఎలా సమకూర్చాలని అనే దానిపై సమీక్ష చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సామర్లకోట రూరల్ : వేట్లపాలెంలో పోలింగ్ కేంద్రాలను బుధవారం డివిజన్ ఎన్నికల అధికారి, ఆర్‌డిఒ, జె.సీతారామారావు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఇబ్బందులు, వసతులు పరిశీలించారు. కేంద్రాల పరిధిలోని ఓటర్ల జాబితాలను పరిశీలించి మార్పు చేయాల్సిన కేంద్రాలు మార్పు చేసేందుకు వీలుగా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు, సూపర్ వైజర్లకు ఆయన పలు సూచనలు చేశారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సందర్శన

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జెఎన్‌టియు యూనివర్సిటీలో చంద్రబాబు హయాంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ బుధవారం సందర్శించారు. సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. చంద్రబాబుపై వైసిపి ప్రభుత్వం నిందలు వేసి అకారణంగా అరెస్ట్ చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ అంటూ నిందలు వేస్తున్నారో ఆ సెంటర్‌ను విజిట్ చేయడం ద్వారా ఎంత మంది భవిష్యత్ ఇచ్చానేది చెప్పాలనుకుంటున్నామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా 2 లక్షల 13 వేల మంది ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత బాబుదేనన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న ఈ సెంటర్ల వల్ల స్కామ్ జరిగిందనడం తగదన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : రవి

ప్రజాశక్తి – కాకినాడరూరల్

'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పరిష్కరిస్తారని వైఎస్ఆర్ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి లింగం రవి పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట రాయుడుపాలెం గ్రామ సచివాలయం-2 పరిధిలో వైఎస్ఆర్ పింఛను కానుక కార్యక్రమంలో భాగంగా నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సచివాలయం కార్యదర్శి మహేష్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైఎస్సార్ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి లింగం రవి ముఖ్యఅతిథిగా పాల్గొని సచివాలయం-2 పరిధిలో 37 నూతన ఫించన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా వైఎస్ఆర్ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి లింగం రవి మాట్లాడారు. గడప గడపకూ కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యనూ



పింఛను అందిస్తున్న రవి తదితరులు

పరిష్కరిస్తారన్నారు. అందులో భాగంగా 37 మంది లబ్దిదారులకు పింఛన్లు అందించామన్నారు. కొంత మంది ధరఖాస్తు చేసుకున్నారని, వారికి త్వరలోనే పింఛను వస్తుందన్నారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలను నేరుగా ఇంటివద్దకే అందిస్తున్న సిఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డికె.వరప్రసాద్, కొత్తపల్లి గిరీష్, తిరగాటి లక్ష్మి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ గీత, వాలంటీర్లు రాజేశ్వరి, గనికలక్ష్మీ, నలిని, పార్వతి పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి -కరప

కరపలో గ్రామీణ వైద్యులకు మెడికవర్ వైద్యులు వంశీకృష్ణ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. బుధవారం కరపలో చిరంజీవి కల్యాణ మండపంలో కరప, పెదపూడి, తాళ్లరేవు, కాజులూరు మండలాల వివిధ సంఘాల గ్రామీణ వైద్యులకు ఈ అవగాహన కల్పించారు. దగ్గు, రొంప, జ్వరం తదితర వ్యాధులకు వైద్యం అందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు. ఆయా సంఘాల నాయకులు కె.సతీష్‌బాబు, గునిపే శోభన్‌బాబు, జెవివి.సూర్యనారాయణ, ఏడుకొండలు, ప్రసాద్, షరీఫ్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ డిజిఎం విజయసారథి, పిఆర్ఒలు, ప్రేమ్‌కుమార్, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

కాకినాడ నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి. నెం. 2679/2017/F3 తేది.13-09-2023

షార్ట్ టెండరు నోటీసు

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో అన్ని వెజిటేబుల్ మార్కెట్స్ నుండి వచ్చు వెజిటేబుల్ వేస్ట్ రమణయ్యపేట నందు గల SPCA కు తరలించుటకు ఒక ట్రాక్టరు మరియు ఇద్దరు పనివారు 90 రోజులు ఏర్పాటు చేయుటకు ఆన్లైన్ టెండరు పిలుచుటకు కాల వ్యవధి లేనందున అత్యవసర దృష్ట్యా షార్ట్ టెండర్లు (బాక్స్ టెండర్లు) కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఈ దిగువ తెలిపిన విధముగా కమిషనరు గారిచే గాని, వారి అనుమతి పొందిన అధికారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు ది. 19-09-2023 సాయంత్రం గం॥ 4.00 ల వరకు స్వీకరించి అదే రోజు గం॥ 4.30 ని॥లకు అప్పటికి హాజరు అయిన టెండరుదారుల సమక్షములో తెరవబడును. టెండరు షెడ్యూల్ ఖరీదు మరియు ధరావత్తు చెల్లించుటకు ఆఖరు తేది. 16-09-2023.

వ. నెం.	వివరములు	అంచనా మొత్తం రూ.	ధరావత్తు రూ.	టెండరు షెడ్యూల్ ఖరీదు రూ.
1	కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో అన్ని వెజిటేబుల్ మార్కెట్స్ నుండి వచ్చు వెజిటేబుల్ వేస్టు రమణయ్యపేట నందు గల SPCA నకు తరలించుటకు ఒక ట్రాక్టరు రోజుకి రూ.3265/- (3265/- x 90 - 293,850/-) మరియు పనివారికి రోజుకి రూ. 625/- చొప్పున ఇద్దరు పనివారిని ఏర్పాటు చేయుటకు (625/- X2X90-1,12,500/-)	రూ.4,79,493/- (GST 18% తో కలిపి)	రూ.11990/-	రూ.1000/- రూ. 125/- VAT

ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళల యందు ప్రజారోగ్య విభాగము నుండి తెలుసుకొనవచ్చును.

సం/- కమిషనరు, నగరపాలక సంస్థ, కాకినాడ

CHANGE OF ADDRESS

OMKAR SHRIMP HATCHERIES, Principal Place of Business at D.No. 2-A87, Vemavaram, Thondangi Mandalam, Kakinada (Dist), Andhra Pradesh - 533401 (New Address)

(Old Address) **OMKAR SHRIMP HATCHERIES** (Old Address) with the Principal place of Business at D.No. 4-50, Vemavaram, Thondangi Mandalam, East Godavari (Dist), Andhra Pradesh - 533401.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

నేను, కట్టా గోపాలకృష్ణ, తండ్రి: రామారావు, డోర్ నెం. 2-60, పసలపూడి గ్రామం, ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా నివాసిని. **ఆధార్ నెంబర్ 667394967139.** తూర్పుగోదావరి జిల్లా, పసలపూడి గ్రామంలోని నా పేరు మీద ఉన్న 30 సెంట్లు పొలం మరియు ఇంటి తాలూకు ఒరిజినల్ **డాక్యుమెంట్ నం. 546/2005** రు గలవి, మా ఇంటి నుండి జిరాక్స్ తీయించుట నిమిత్తం వెళుతుండగా పోయినవి. దొరికినవారు సెల్ **9398815185** కు తెలియజేయగలరు.

కట్టా గోపాలకృష్ణ
తండ్రి: రామారావు, డోర్ నం. 2-60
పసలపూడి గ్రామం, ఉండ్రాజవరం మండలం
తూ॥గో॥జిల్లా, సెల్: 9398815185

టైటిల్ డీడ్ పడిపోయినది

శ్రీ వల్లూరి అప్పారావు పిఏసిఎస్, మండపేట. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, మండపేట గ్రామ కాపురస్తులు శ్రీమతి వల్లూరి లక్ష్మీ లావణ్య, భర్త: కృష్ణమోహన్ వారు మావద్ద లోను హామీగా ఉంచిన భూమి యాజమాన్యం హక్కు పత్రము (టైటిల్ డీడ్) ఆడిట్ నిమిత్తము మండపేట సొసైటీ నుంచి బ్యాంకుకు వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావున దొరికినవారు ఈక్రింద అడ్రస్‌లో అందజేయగలరు.

పొసుబుక్కు వివరములు:
వల్లూరి లక్ష్మీ లావణ్య, భర్త: కృష్ణమోహన్ మండపేట, ఖాతా నెంబర్: 1425, సర్వే నెంబర్: 829-1, విస్తీర్ణం: 0.86 సెంట్లు, మండపేట.

అందజేయవలసిన అడ్రస్:
శ్రీ వల్లూరి అప్పారావు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
అయ్యప్పస్వామి గుడి దగ్గర, మండపేట
సెల్: 9959126987

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, పిఠాపురం వారి కోర్టులో

H.M.O.P. No. 54/2023

Between:
కొప్పన వీరబ్రహ్మ నాగేశ్వరరావు
-పిటీషనరు
మరియు
కొప్పన సూర్యాదేవి, భర్త: వీరబ్రహ్మ నాగేశ్వరరావు, D/o. పెనుపోతుల రాంబాబు, వయస్సు 25 సంవత్సరములు, డోర్ నెం. 10-135, రామజన్మభూమి వీధి, శంఖవరం, శంఖవరం మండలం, కాకినాడ జిల్లా.
-రెస్పాండెంటు

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనరు మీ నుండి విడాకులు కోరుచూ దాఖలు చేసుకొనగా, శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారంగా పై నెంబరు పిటీషనులో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 18-09-2023వ తేదీకు వాయిదా వేసియున్నారు.** సదరు వాయిదా రోజున శ్రీ కోర్టు వారు ఎదుట **ఉదయం గం॥ 10.30లకు** స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 18-09-2023

కందా వెంకటరమణ, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9346330567

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 984/2019

Between:
బొడ్డు భైరవస్వామి **-వాది**
AND
కాలి విజయకుమారి **-ప్రతివాది**

To:
కాలి విజయకుమారి,
W/o. పి.ఎం.ఎస్.బాబూరావు,
టీచర్, జిల్లాపరిషత్ హైస్కూల్,
బ్రౌన్‌పేట, సామర్లకోట,
కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తము ది. 29-9-2023 కు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 29-9-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు** హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షము నందు విచారించబడును.

(By Court Order)

నృసింహదేవర విశ్వాధం
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
ది. 13-9-23 సెల్: 9505411444